


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

గురువారం 19 జూన్ 2025 పేజీలు 05


## రైతులకు బాసటగా రైతు భరోసా

**- వానాకాలం ప్రారంభానికి ముందే**

**రూ.112.86 కోట్ల నిధుల జమ**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్.**

వానాకాలం సీజన్‌కు ముందే రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం, రైతులకు



బాసటగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. వానాకాలం-2025 సీజన్‌కు సంబంధించి నిర్మల్ జిల్లాలో మొత్తం రైతులు 1,86,400 గాను మంగళవారం నాటికీ డిబిటి ద్వారా విజయవంతంగా 1,33,135 మంది రైతులకు రూ.112.86 కోట్లు నిధులు నేరుగా రైతుల ఖాతాలో చేరినట్లు వివరించారు. రైతుల బ్యాంకు ఖాతాల వివరాలు రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేసినట్లు, మిగిలిన రైతుల ఖాతాల్లోనూ త్వరలోనే నిధులు జమ కాబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ని ఎకరాలున్నా అన్ని ఎకరాలకు తగిన పెట్టుబడి సాయం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టినట్లు వివరించారు. పెట్టుబడి భారం తగ్గించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ఈ పథకం ప్రభావవంతంగా ఉపయోగపడుతోందని చెప్పారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక బుధవారం ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా వానాకాలం-2025



కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 37 వేల 604 మంది రైతులకు సంబంధించిన 142 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 13 వేల 886 మంది రైతుల ఖాతాలలో 86 కోట్ల 42 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలని తెలిపారు.

## భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భవనంలో తహశిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి, వెంకట్రావుపేట గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

(మిగితా...2లో)

## మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై పోలీస్, రెవెన్యూ, సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్య, రవాణా, గిరిజన సంక్షేమ, పంచాయితీ రాజ్, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాలు జరగకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, ఎవరైనా గంజాయి సాగు చేసినట్లయితే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా లభించే పథకాల లబ్ధిని రద్దు చేయాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల పరిసరాలలో గల కిరాణా దుకాణాలు, పాన్ టేలాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు జిల్లా అయినందున పక్క రాష్ట్రం నుండి వచ్చే వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేయాలని, ఆటో, లారీ డ్రైవర్లు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మందుల దుకాణాలలో మత్తుపదార్థాలకు సంబంధించిన విక్రయాలపై తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, మహిళ సంఘాలతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ వచ్చే 2 నెలలలో పోలీస్ కళాజాత బృందం వారిచే జిల్లాలలో ప్రతి సోమవారం, గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిని గుర్తించి వారిపై పి.డి. యాక్టు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా నిర్వహిస్తామని, సరిహద్దు ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపడతామని, అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, జిల్లా మాధ్యమిక అధికారి కళ్యాణి, వ్యవసాయ, విద్య, ఆబ్కారీ, జాతీయ రహదారులు, డ్రగ్స్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా విద్యాధికారి సీతారాం**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. బుధవారం రోజున తన కార్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టులకు కౌన్సిలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు కౌమార బాల, బాలికలకు ఆరోగ్యం పై దృష్టి సాధించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అలాగే పొగాకు ,మద్యం సేవించడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు, బోధకాలు లాంటి వ్యాధులపె అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా తెలియజేయాలి అన్నారు. వ్యక్తిగత ,పరిసాలు పరిశు భ్రతలపై శ్రద్ధ పెట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని



కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. పాఠశాలలో తరగతి గదులు, వంట శాల, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటితో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# కాజీపేట వన్ గనిలో

## కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు

**- కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేత.**

**బెల్లంపల్లి, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

పూర్తిగా స్వేచ్ఛ లేకుండా అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరువైందని, కనికరం లేకుండా కార్మికులతో అధికారులు పనిచేస్తున్నారని, అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులకు



గాలి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రావెలింగ్ రోడ్లు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న కార్మికులు, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో సామాన్లు అందుబాటులో ఉంచడం లేదని, కోల్ కటర్లకు సర్ఫేస్ నుండి మ్యాగ్జిన్ వరకు వెళ్లి మందు డబ్బాలు తీసుకువచ్చే క్రమంలో డబ్బాలకు లాక్ సిస్టం లేకపోవడం, ఫేసులో ఉళ్లు కోసే రాడు నాణ్యత లేకపోవడం, బిట్ల నాణ్యత సరిగ్గా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న కార్మికులు. అదేవిధంగా కాసీపేట వన్ ఏ గనిలో ట్రావెలింగ్ నడక దూరంగా ఉండడం, ఉన్నదారి కూడా గుంతల మయంగా ఉండటం వలన ఇబ్బంది పడుతున్న కార్మికులు. కోల్కటర్లు ఉళ్లు కోసే ప్రదేశాలలో నీటిని తొలగించకుండా బురదలో పని చేయించడం, పనికి తగిన పనిముట్లు అందించకపోవడం, కార్మికునికి అందుబాటులో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం, పని ప్రదేశాల్లో గాలి లేక ఇబ్బంది పడుతున్న కార్మికులు. కార్మికులకు రెస్ట్ రూములు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ, అలసిపోయిన కార్మికులు ఏదో ఒక స్థలంలో కూర్చుంటే, వర్షాకాలంలో విషపూరితమైన పాముల నుండి తేళ్ల నుండి ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందనీ, వెంటనే రెస్ట్ హాల్ నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కోల్కటర్లు తమ పని చేస్తున్న ప్రదేశాలను నీటిని బురదను తొలగించమని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని, కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి పని చేపిస్తున్నారని, కార్మికులు ఆవేదన చెందుతున్నారు. అధికారుల మాట వినని యెడల సస్పెండ్ చేస్తాం నోటీసులు ఇస్తామని బెదిరిస్తున్నారని, కార్మికులు అంటున్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలను కాసిపేట వన్ కాజీపేట వన్ గని కార్మికులు ప్రతిరోజు ఎదుర్కొంటున్నారని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని గని కార్మికులు మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.

# కొలతల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

**వాంకిడి జూన్ 18,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి: ఇందిరమ్మ ఇళ్లను కొలతల ప్రకారం నిర్మించుకోవాలని హౌజింగ్ ఏఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పోషం అన్నారు. బుధవారం మండలంలోని ఖమానా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునూలే నారాయణ మాట్లాడుతూ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. విడతల వారీగా బిల్లులు అందుతాయని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల సూచనల ప్రకారం పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం జీవన్. సెల్యూట్ కార్ టెంటు, గంగాధర్ ,తిరుపతి, లబ్ధిదారులు ఉజ్వల, చేతన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ లబ్ధి పొందే ప్రతి ఒక్కరిపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ లబ్ధి పొందే ప్రతి లబ్ధిదారుడిపై పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేయూత పించనుపై మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని, ప్రతి పథకంలో వారి భాగస్వామ్యం చాలా అవసరమని అన్నారు. పేదవారికి అందిస్తున్న చేయూత పింఛన్ ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని, చనిపోయిన పింఛనుదారుడు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి మంజూరుపై పరిశీలన జరిపి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. 21 రకాల దివ్యాంగ పరీక్షలు సదరన్ క్యాంపులలో నిర్ధారించడం జరుగుతుందని, పింఛను ఎంపికలో దరఖాస్తుదారుడి ఆర్థిక పరిస్థితి పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు గిరిజన గ్రామాలలో ప్రధానమంత్రి జూగా పథకం క్రింద నిర్వహిస్తున్న శిబిరాలకు పంచాయతీ కార్యదర్శులు హాజరై గిరిజనులకు ఆధార్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు



లేని వారిని గుర్తించాలని, గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ చేసి అవసరమైన మందుల చిట్టు అందించాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామాలలో ప్రతి ఇంటింటికి మొక్కలు అందజేయాలని, గ్రామాలలో ఉన్న ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలలో, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా అర్హులైన పేదవారిని గుర్తించి ఎంపిక చేయాలని, ఎంపికైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, దోమల వృద్ధిని నివారించేందుకు నీటి నిలువ ప్రాంతాలు, మురుగు కాలువలలో దోమల మందు పిచికారి చేయాలని, దర్గత రహదారులలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ప్రపంచ డ్రగ్ డే ను పురస్కరించుకొని ప్రజలు, యువతకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. భారీ వర్షాలు కురిసే సమయంలో వాగులు, వంతెనలు దాటకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆయా ప్రభావిత ప్రాంతాలలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమైనదని, పంచాయతీ కార్యదర్శులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ -2025 కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను



ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ

## -విజయవంతం చేయాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి

**మంచిర్యాల, జూన్ 18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఈనెల 20వ తేదీన నస్పూర్ లోని ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో-కన్వీనర్లు కె.వెంకటస్వామి, సత్యగౌడ్ లు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం




ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ మహాసభకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఫెడరేషన్ రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. జిల్లాలో సంఘం నిర్మాణం, సభ్యత్వం, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై ఈ సందర్భంగా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో విరివిగా సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న విలేకరులు స్వచ్ఛందంగా సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ మహాసభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని పాత్రికేయ మిత్రులను మహాసభకు సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు భాస్కర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్‌ను కలిసిన

# ఐఎన్టీయూసీ నాయకులు

**నస్పూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్ ని శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్, ఐ ఎన్ టి యు సి నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, మారేపల్లి బాబు, మెండి వెంకటి, ఐ ఎన్ టి సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ నుండి మహోర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం

### - డిఎమ్ పండరి

**నిర్మల్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ నుండి పవిత్ర క్షేత్రాలు అయినా రేణుక మాత,దత్తత్రేయ,అనసూయ మాత దేవాలయములు గల మహోర్ కు బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. నిర్మల్ నుండి ఉ!! 06.20 ని!!లకు బయలుదేరి 10.20 ని!! కు చేరుకొని అక్కడి నుండి 11 గం!!లకు బయలుదేరి మ!! 3 గం!! లకు నిర్మల్ చేరుకుంటుందని,మరొక బస్సు 12.50 ని!! లకు నిర్మల్ నుండి బయలుదేరి సా!! 4.50 ని!! చేరుకొని మహోర్ నుండి సా!! 05.00 గం!! లకు బయలుదేరి రాత్రి 9 గం!! లకు నిర్మల్ చేరుకుంటుందని, ఉదయం బస్సుకు వెళ్లిన వారు సాయంత్రం బస్సుకు దర్శనాలు చేసుకొని తిరిగి రావచ్చని ఆయన తెలిపారు. ఈ బస్సులో మహిళలకు తెలంగాణ బార్డర్ వరకు ఆధార్ కార్డ్ పై ఉచిత ప్రయాణం వర్తిస్తుందని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.



### కారుణ్య నియామకాలలో శ్రీరాంపూర్ ఏరియాలో

# నియామక పత్రాలు

**శ్రీరాంపూర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామక పత్రాలు 25 మంది యువతీ-యువకులకు ఎం. శ్రీనివాస్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు, కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్ఫేస్ లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా, గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని అన్నారు. అలాగే తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకోవాలని, సింగరేణిని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. అదే విధంగా వారి తల్లిదండ్రులను, అత్త మామలను కూడా మంచిగా చూసుకోవాలని సూచించారు. సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం మీ



అదృష్టంగా భావించాలి అని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రగతిపథంలో వెళ్తుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగంలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని ప్రమాద రహిత సింగరేణిగా చేయాలని కోరారు. ఈరోజు వరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో 3846 కారుణ్య నియామక పత్రాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పిఓ పి. కాంతారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బడిలో బెత్తం దెబ్బలు లేక విద్యార్థుల బతుకులు ఆగం

**- తల్లిదండ్రుల అతి గారాబానికి తోడు ప్రభుత్వ నిర్ణయాలతో బెత్తం బడికి దూరమయింది**

**- క్రమశిక్షణను అలవార్చుకునే వయసులో వ్యసనాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు**

**సారంగాపూర్,జూన్ 18,సూర్య మేజర్ న్యూస్:**

తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువు దే అంటారు.కనీ పెంచేది తల్లిదండ్రులు అయినప్పటికీ విద్యార్థుల భావి భవిష్యత్తు



కోసం క్రమశిక్షణను అలవార్చేది మాత్రం గురువులే,ఒకప్పుడు ఇంట్లో ఎంత గారాబంగా పెరిగిన, బడికి వెళ్లిన తర్వాత మాత్రం తల్లి దండ్రులకు కూడా భయపడని విద్యార్థులు,



గురువులను చూస్తే మాత్రం భయపడేవారు, దశబ్ద కాల క్రితం పిల్లలను క్రమశిక్షణలో ఉంచేందుకు గురువులు బెత్తానికి పని చెప్పేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారు మారయ్యింది. తల్లిదండ్రుల అతి గారాబానికి తోడు, ప్రభుత్వ నిర్ణయాలతో బెత్తం బడికి దూరమయింది. బెత్తం బడికి దూరమై నాటి నుండి విద్యార్థులలో క్రమేపి మార్పు మొదలయింది. క్రమశిక్షణతో విద్యాబుద్ధులతో పాటు, జీవిత కాలానికి సరిపడా క్రమశిక్షణను నేర్చుకోవాల్సిన సమయంలో, ఇతర వ్యసనాలకు అలవాటు పడుతున్నారు.మారుతున్న కాలనుగుణంగా విద్యార్థులకు తల్లిదండ్రులు అతి స్వేచ్ఛ నిస్తుండడంతోఉపాధ్యాయులు తమ చేసేదేమీ లేక మిన్నుకుండాల్సిన పరిస్థితి నెలకొంది దుస్థితి ఏర్పడుతుంది.సమాజంలో ఇలాంటి పరిస్థితి దూరం కావాలంటే,తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మద్దతునిచ్చి ఏదైనా తప్పు జరిగినప్పుడు ఉపాధ్యాయులను నిందించకుండా, వారి పక్షాన నిలబడితే,మంచి విద్యాబుద్ధులతోపాటు, క్రమశిక్షణ అలవాటవుతుంది.

## అనారోగ్యం భరించలేక మహిళ ఆత్మహత్య

**లక్షెట్టిపేట, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన బిళ్ళ దేవక్క అనే 59సంవత్సరాల మహిళ అనారోగ్య సమస్యలు భరించలేక బుధవారం ఇంట్లో ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు గత 10సంవత్సరాల నుండి బిపి, షుగర్, థైరాయిడ్ తో బాధపడుతుంది. ఆసుపత్రుల్లో చూపించుకొని మందులు వాడిన నయం కాలేదు. అవే కాకుండా గత 10నెలల క్రితం కాన్సర్ వ్యాధి రావడంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుంది. ఈరోజు హైదరాబాద్ ఆసుపత్రిలో చూపించేందుకు వెళ్లాల్సి ఉండగా కూతురు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో బంధువులకు చెప్పగా వాళ్ళు వెళ్లి చూసేసరికి ఊరికి వేలాడుతూ చనిపోయి ఉంది. మృతురాలు కూతురు దావన పెల్లి శ్రీవాణీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.




### భూభారతి రెవెన్యూ సదస్సులలో

# దరఖాస్తుల వెల్లువ

**సారంగాపూర్,జూన్ 19,సూర్య మెజర్ న్యూస్:**

భూ సమస్యల పరిష్కారానికి అధికారులు నిర్వహిస్తున్న భూభారతి సదస్సులకు రైతుల నుండి విశేష స్పందన లభిస్తుంది.సారంగాపూర్ మండల ఎమ్మార్వో శ్రీదేవి,సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ,సరైన రీతిలో ప్రచారం నిర్వహిస్తుండడంతో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులను చేసుకుంటున్నారు.రెవెన్యూ సదస్సులను నిర్వహించే గ్రామాలలో ఒకరోజు ముందుగానే రైతులకు సమాచారం చేరవేస్తుండడంతో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.మండలంలోని జామ్,మలక్ చించోలి గ్రామాలలో బుధవారం రోజు భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించగా జాం గ్రామంలో 150 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులను అందజేయగా,మలక్ చించోలి




గ్రామంలో 30 మంది రైతులు దరఖాస్తులను అందజేశారు. జామ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో శ్రీదేవి,సర్వేయర్ యోహన్,స్వప్న పాల్గొనగా,మలక్ చించోలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్ఐ వెంకట నర్సయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం

## సీఎంపిఎఫ్ త్వరితగతిన అందాలి

శ్రీరాంపూర్ జూన్ 18 సూర్య మేజర్ న్యూస్:

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలకు సంబందించిన "సిఎంపిఎఫ్ జాయింట్ వర్క్ షాప్" జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష



సమావేశం నిర్వహించటం జరిగింది. ఇట్టి సమీక్షా సమావేశంలో రీజినల్ కమిషనర్ సిఎంపిఎఫ్, గోదావరిఖని హరి పచౌరి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబందించిన సమస్యల పరిష్కార మార్గం, పెన్షన్ చెల్లింపు, పెన్షన్ సెటిల్‌మెంట్, పెన్షన్ల సవరణ, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల గురించి రిజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్ కి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ నిది అందటంలో ఆలస్యం కాకుండా చూడాలని, పదవీ విరమణ అయిన వెంటనే సిఎంపిఎఫ్ నిది ఉద్యోగికి త్వరిత గతిన అందేలా చూడాలని అన్నారు. పెండింగ్ సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డివైపిఎం వి. దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి. కాంతారావు, మందమర్రి ఏరియా డివైపిఎం అసిఫ్, బెల్లంపల్లి ఏరియా సీనియర్ పిఓ ప్రశాంత్, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలో సంక్షేమ అధికారులు, వివిధ గనుల, విభాగాల క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్నగర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల రాష్ట్ర క్యాబినెట్లో చేరిన మంత్రి వివేక్ వెంకటస్వామినీ నేడు సెక్రటేరియట్ లో సెకండ్ ఫ్లోర్లో తనకు కేటాయించిన ఛాంబర్ లో రాష్ట్ర కార్మిక ఉపాధి మైనింగ్ ఫ్యాక్టరీల శాఖ మంత్రిగా ఆయన చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మంత్రి వివేక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఉన్నారు.



## రైతు భరోసా పథకంలో జిల్లాలోని 95 వేల 975 మంది రైతుల ఖాతాలలో 109 కోట్ల రూపాయలు జమ - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 95 వేల 975 మంది రైతుల ఖాతాలలో 109 కోట్ల 85 లక్షల రూపాయల వానాకాలం పెట్టుబడి సాయం నగదును జమ చేయడం




జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్, ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమైన వేళ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు 4 లక్షలకు పైగా ఎకరాల విస్తీర్ణంలో పత్తి, కంది, పెసర, సోయాబీన్ తదితర పంటలను రైతులు సాగు చేస్తూ ఉంటారని తెలిపారు. జిల్లాలోని 1 లక్ష 42 వేల 386 మంది రైతులకు 264 కోట్ల 30 లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించవలసి ఉండగా, బుధవారం వరకు 4 ఎకరాల లోపు ఉన్న 95 వేల 975 మంది రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించడం జరిగిందని, త్వరలోనే మిగతా వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆదివాసి మహిళలను టార్గెట్ చేసిన ముఠా

### - గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న వ్యాపారం - ఇందులో పోలీస్ పాత్ర ఉండటం గర్వకారణం- యువతి మిస్సింగ్ కేసు పై చేదించిన పోలీసులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో వాదిగొంది గ్రామం, ఆసిఫాబాద్ మండలానికి చెందిన యువతి మిస్సింగ్‌గా ఉన్నట్లు ఒక వారం క్రితం వచ్చిన పిటిషన్‌పై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం, తనను మోసగించి, తక్కువ కులానికి చెందిన వ్యక్తిగా చూపిస్తూ, తనని అమ్మి వేసిన ఎవరు రారు అని భావించి, తనని రూ. 1,30,000కు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు అమ్మేసినట్లు తెలిపింది. వారు ఆమెను బలవంతంగా తప్పుదారిలో నెట్టినట్లు ఆమె తెలిపింది. ఈ నేపథ్యంలో, మరో బాధిత యువతి ముందుకొచ్చి, తనను కూడా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వేరే వ్యక్తులకు రూ. 1,10,000కు అమ్మేశారని, అదే విధంగా మోసపోయానని తెలియజేసింది. ఈ రెండు ఘటనలపై వేరే వేరే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, మొత్తం 9 మంది నిందితులు ఈ కేసుల్లో ఉన్నట్లు గుర్తించగా, వారిలో 6 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. మిగతా నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనలు ఒంటరి మహిళలు, పెళ్లి కానీ వారు, భర్త చనిపోయిన వారు ఇలాంటి మహిళల పై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అక్రమ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. దర్యాప్తు కొనసాగుతోంది. అరెస్టు అయిన వ్యక్తులలో పరికి పండ్ల.



విజయలక్ష్మి, మంచిర్యాల్. సత్యం శెట్టి. సుజాత, అసిఫాబాద్. బోయరే. పంచపుల, ఆసిఫాబాద్. తాండూరి. ఉష ,బెండర, కామెరి హరిదాస్, ఆసిఫాబాద్. దుర్గం సుధాకర్, మంచిర్యాల్. బషీర్ రమేష్ గౌడ్, మధ్యప్రదేశ్. వీరి వద్ద నుండి 6 మొబైల్ ఫోన్స్ 50 వేల రూపాయలు ఒక బైకు స్వాధీనం. హరిదాస్ ఆసిఫాబాద్ కు చెందిన వ్యక్తి ఇతను ఇంతకు ముందు కూడా పోలీసు స్టేషన్ తిర్యాని పరిధిలో ఇలాగే ఓ క్రూరమైన నేరంలో పాల్గొనడమైనది. క్రైం నం. 30/2019గా నమోదు చేయబడి ఉంది. ఈ కేసులో ఐపిసి సెక్షన్లు 366, 370(ఎ)(2), 376(2)(ఎన్), అసభ్య ట్రాఫికింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 5(1)(ఎ), మరియు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టంలోని సెక్షన్ 3(2)(వీ) కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసు ప్రస్తుతం ఎస్సీ/ఎస్టీ (పిఎఎ) చట్టం కింద ట్రయల్ కోసం ప్రత్యేక న్యాయమూర్తి, అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు, అదిలాబాద్ - నందు ఎస్‌పిఎల్ ఎస్‌సి నం. 13/2020గా కొనసాగుతోంది.

## బెల్లంపల్లిలో ఆటోల నుండి పడి విద్యార్థి రిహన్ మృతి

**బెల్లంపల్లి, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణం బాపూ క్యాంపు బస్తిలోని ఈ ఎడ్ కేర్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న రిహన్ (6) స్కూల్ నుండి ఆటోలో ఇంటికి వెళ్తున్న సమయంలో సుభాష్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పంది రోడ్డుకు అడ్డం రావడంతో పందిని తప్పించబోయి ఆటో కట్ చేయడంతో ఆటోలో కూర్చున్న రిహాన్ కింద పడిపోయి తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన రిహాన్ ను బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు అప్పటికే రిహన్ మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన కలుగుర సంతోష్ జ్యోతి లకు ఇద్దరు సంతానం రిహన్ పెద్దవాడు, కూతురు సమన్వి కుమారుడు రిహన్ మృతి చెందడంతో ఆసుపత్రిలో తల్లిదండ్రులు కన్నీరు అందరిని కలచివేశాయి. బెల్లంపల్లి 2టౌన్ ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆసుపత్రికి చేరుకున్న విద్యార్థి సంఘాలు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యాజమాన్యాలు ఫిట్నెస్ లేని వెహికల్లను ప్రొవైడ్ చేస్తూ విద్యార్థుల విద్యార్థులకు బస్సు కంటే తక్కువ రాయితీలో ఈ వెహికల్స్ ను అందజేస్తున్నామని పేరెంట్స్ ను నమ్మపలుకుతూ ఫిట్నెస్ లేని వాహనాలను కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో అధిక సంఖ్యలో వాహనాలలో విద్యార్థులను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇదే సంఘటన ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో ఎడ్యుకేర్ హెడ్ కేర్ పాఠశాలలో జరిగింది. దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే భరించాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని, ఈ ఎడ్ కేర్ పాఠశాల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నదికారులను డిమాండ్ చేశారు.

## పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ

**జన్నారం, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులను బుధవారం స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష పోలీసులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, వాహన బీమా, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర రికార్డులను పరిశీలించారు. డ్రైవర్, హెల్పర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సై అనూష మాట్లాడుతూ బస్సులో పాఠశాల కాంటాక్ట్ నెంబరు, ఫస్ట్ ఎయిడ్ కిట్టులు, విండోలు, ఫైర్ సేఫ్టీ కిట్, ఐడి కార్డులు,



డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పకుండా ఉండాలన్నారు. అదేవిధంగా బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలన్నారు. బస్సులు నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ఫోన్లో మాట్లాడటం, మద్యం సేవించి వాహనాలను నడిపినట్లు తమ దృష్టికి వస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రజలకు అనువుగా భూ భారతి

**కన్నెపల్లి,జూన్18, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం జన్కపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని బుధవారం రోజు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో భూభారతి పథకం ఒకటి. ఈ భూభారతి చట్టం ద్వారా




రైతుల భూమికి సంబంధించిన సమస్యలను గత ప్రభుత్వం ధరణిలో లోటుపాట్లను సవరించి భూభారతి యందు పరిష్కరించడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టంలో రైతులకు ఏర్పడినటువంటి భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి భూభారతి చట్టం పనిచేయడం జరుగుతుందని ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ తెలియజేయడం జరిగింది. జన్కాపూర్ గ్రామంలో ఉన్నటువంటి రైతులు వారి సమస్యలను తీర్చుకొనుట కొరకు భూభారతి సదస్సులో తమ సమస్యలను పేర్కొనడం జరిగింది. భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆర్డీవో హరికృష్ణ, కన్నెపల్లి ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ధరణి ఆపరేటర్ గురుమూర్తి, సీనియర్ అసిస్టెంట్ మాంతయ్య, ఆర్ఐ లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ కేతమ్మ మరియు అనిల్ ,రికార్డర్ అసిస్టెంట్ భీమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆటస్థలం ,చిల్డ్రన్ పార్క్ నిర్మించాలని వినతి

**వాంకిడి జూన్ 18సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి వాంకిడి కాంగ్రెస్ యూత్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని గ్రంథాలయానికి పక్కా భవనం లేకపోవడంతో చదువుకున్న యువకులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే శాశ్వత ఆటస్థలం, చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేపట్టాలని వినతి



పత్రం ద్వారా కోరారు. సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు దుర్గం ప్రశాంత్, జాబొరె గణేష్, దాదాజీ ,మల్లయ్య,గుండన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు

**బెల్లంపల్లి, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం నీలయపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక



ఉద్యమంలో పోరాటాలు కొనసాగించారని, భూమి కోసం భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించారని, దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని, ప్రత్యేక రాష్ట్రాలు విభజన కోసం పనిచేశారని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిర్యాల జిల్లా 4వ మహాసభలను ఈనెల 21న బహిరంగ సభ 22న ప్రతినిధుల సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మంచిర్యాల పట్టణానికి వచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎడ్ల గోపాల్ గ్రామ కార్యదర్శిగా, ఊరడి లచ్చన్న సహాయ కార్యదర్శిగా, శ్రీనివాస్ కోశాధికారిగా కౌన్సిల్ సభ్యులుగా, బొంతల భూమయ్య, కోయ పోచన్న, మేడి గణేష్, ఊరడి రవి, విగ్నేష్, రాజేష్, రామెల్ల లక్ష్మి లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## కిశోర బాలికలకు పల్లి పట్టి పంపిణీ

**కెరెమెరి,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ అంగనవాడి కేంద్రాల్లో బాలికలకు పల్లిపట్టీలు బుధవారం పంపిణీ చేశారు. కెరమెరి, చింతకర్ర అంగన్వాడీ కేంద్రాల్లో పలువురు 18ఏళ్ల బాలికలకు చేసి అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారంలో భాగంగా రాష్ట్ర



ప్రభుత్వము సరాఫారా చేస్తున్న ఈ ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 14 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు లోపు బాల బాలికలకు ఎంత ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్తహీనత బారిన పడకుండా కాపాడేందుకు పల్లి పట్టి మేలు చేస్తుందని అంగన్వాడీ టీచర్లు గుణసుందరి, చంద్రకళ తెలిపారు.

# బెస్ట్ డాక్టర్ అవార్డు గ్రహీతలకు

## ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**భైంసా టౌన్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
వైద్య సేవలను సేవాధర్మంగా భావిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందిస్తున్న డా. ఉప్పరి కాశినాథ్ (సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్, భైంసా), డా. అనిల్ కుమార్



జాధవ్ (పెడియాట్రిషియన్) లు ఇటీవల సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "బెస్ట్ డాక్టర్ అవార్డు" అందుకున్నారు. వీరి అసాధారణ సేవలను గౌరవిస్తూ, ఆనందిత ఫౌండేషన్ తరఫున హైదరాబాదులో ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైద్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అవార్డులు గర్వకారణమే కాని, అవి మరింత బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు. తమ లక్ష్యం గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ దుగ్గే, శ్రీనివాస్ గడ్డం తదితరులు పాల్గొని వైద్యులకు అభినందనలు తెలియజేశారు.

# తల్లి మెడలోని గొలుసు పోయిందని కొడుకు నాటకం

- తీరా విచారిస్తే కొడుకే దొంగ
- చాకచక్యంగా కేసును ఛేదించిన పోలీసులు

**మందమర్రి, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
అభిమానంతో బంగారు గొలుసును మెడలో వేసి తల్లికి సర్ప్రైజ్ ఇస్తాడు ఏ కొడుకైన.. కానీ అందుకు విరుద్ధంగా తల్లి గొలుసును దొంగిలించి ఎవరో అగాంతకుడు నా తల్లి మెడలోని గొలుసును లాక్కెళ్లాడని నాటకం ఆడాడు. గొలుసు చోరికి గురైందని వృద్ధురాలి మనువడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా చాకచక్యంగా దర్యాప్తు చేసిన మందమర్రి పోలీసులు చివరకు కొడుకునే ముద్దాయిగా తేల్చారు. చేసిన అప్పులను తీర్చేందుకు ఏకంగా తల్లి మెడలోని రెండు తులాల బంగారు గొలుసును దొంగిలించి పోలీసులకు చిక్కి చివరకు కటకటాల పాలయ్యాడు. కేసు పూర్తి వివరాల్లోకి వెళితే పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో నివాసముంటున్న విజయపురి పుల్లమ్మ (76) అనే వృద్ధురాలు, అనారోగ్యానికి గురై మంచంలో ఉన్న సమయంలో గత నెల 24 వ తారీఖు రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో వృద్ధురాలి మెడలోని రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడని ఆమె మనువడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ సాంకేతికతో పాటు మానవ వనరుల పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టగా, బయటి వ్యక్తులు ఈ నేరం చేసి ఉండరని పోలీసులు అనుమానించారు. ఈ క్రమంలో వృద్ధురాలి కుమారుడు విజయపురి శంకరయ్య (65) ప్రవర్తనపై అనుమానం రావడంతో అతన్ని తమదైన శైలిలో విచారించగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా తానే తన తల్లి మెడలోని బంగారు గొలుసును



దొంగిలించినట్లు శంకరయ్య తన నేరాన్ని అంగీకరించాడు. దొంగతనాన్ని కప్పిపుచ్చుకోవడానికి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఈ దొంగతనానికి పాల్పడ్డారని అందరినీ నమ్మించే ప్రయత్నం చేశానని నిందుతుడు తెలిపాడు. చోరీ చేసిన రెండు తులాల బంగారు గొలుసును నిందితుడి నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్ కు తరలించినట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మహేష్, రాకేష్‌లను రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డిసిపి, బెల్లంపల్లి ఎసిపి లు ప్రత్యేకంగా అభినందించారు.

# సమస్యలపై పట్టువదలని విక్రమార్కుడు పండరి

## -తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆర్టీఐ సెల్ చైర్మన్ గా పదోన్నతి

**కుబీర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
హైదరాబాదులోని రీగల్ హెూటల్ లో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో బాల కార్మికులను గుర్తించడం, అంటరానితనం నిషేధించడం, బాల్య వివాహాలను అరికట్టడం, యువతకు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడం, గ్రామంలోని మురికి కాలువల శుభ్రత గురించి ప్రశ్నించడం-సమాధానం రాబట్టడం, మత్తు పానీయాలపై యువత చిత్తు అంటూ యువతకు అవగాహన సదస్సులు నిర్వహించి బహుమతులు అందించడం వంటి సామాజిక సేవ చేస్తున్న డాక్టర్ సాప పండరిని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆర్టీఐ సెల్ చైర్మన్ గాపదోన్నతి కల్పించి, ఐడి కార్డు, ప్రశంస పత్రం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ జనరల్ సెక్రెటరీ గంప హనుమా గౌడ్ నేషనల్ స్థాయి, రాష్ట్రస్థాయి ప్రతినిధులు పలువురు పాల్గొని సాప పండరని అభినందించారు. ఈ సమావేశంలో భాగంగా సాప పండరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.




### పండరి చేసిన సేవా కార్యక్రమాలు

1.నాసికమైన రోడ్లను గుర్తించి మూడు నెలలకే వాటిపై మళ్లీ రోడ్డు వేయించడం.
2.స్మశాన వాటిక పనులను దగ్గరుండి చేయించడం
3.నిరుపేద నిరాశ్రయ విద్యార్థులకు దాతను వెతికి దసరా పండుగ సందర్భంగా కొత్త బట్టలు కొనివ్వడమే కాకుండా, భోజన ఏర్పాట్లు చేయడం
4.తల్లిదండ్రులు లేని అమ్మాయిలకు దాతను వెతికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం
5.కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కుబీర్ గ్రామంలో వంట పాత్రలు లేవు అనగా దాతలు వెతికి వంట పాత్రలను కొనివ్వడం
6.బస్టాండ్ ప్రాంగణంలో మహిళలకు బాత్రూంలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డి ఏం కు చెప్పడంతో పని కాకపోవడంతో, ఆర్ఎం వద్దకు గారికి చెప్పి బాత్రూంల ఏర్పాటు చేయించడమే కాకుండా, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేటట్టు చేయడం
7.ఒకటి కాదు రెండు కాదు వందల విద్యాసంస్థలలో స్కూళ్లలో, జూనియర్ కాలేజీలలో, డిగ్రీ కళాశాలలో మత్తుకు యువత చిత్తూర్-మద్యపాన నిషేధం గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, వ్యాసరచన పోటీలు పెట్టి తమ సొంత ఖర్చులతో గిఫ్టులు అందివ్వడం
8.గ్రామంలో మురికి కాలువలు పరిశుభ్రతను అధికారులకు తెలియజేసి వారు తక్షణమే స్పందించేటట్టు చేయడం
9.అవసరమైన చోట్ల వీధిలైట్లు ఏర్పాటు చేయడం
10. తహసిల్దార్ కార్యాలయంలో చేతివాటం లేనిది పనిచేయడం లేదని ఎమ్మార్వో గారికి చెప్పి దానిని సరిదిద్దడం, అవసరమైన వారికి సకాలంలో తగిన సర్టిఫికెట్లు వచ్చేటట్టు చేయడం

# అత్యాచార నిందితుడికి 10 సంవత్సరాలు జైలు, 40 వేలు జరిమానా

**కాజల్‌నగర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అత్యాచార కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 40 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జ్ ఎంవీ రమేష్ తీర్పు వెలువరించారు.
జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన 22 సంవత్సరాల ఓ యువతి పదవ తరగతి చదివి ఆ తర్వాత చదువు మానేసి ఇంటి దగ్గర కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నది, ఆమె ఇంటి దగ్గరే నివాసముండే నీకోడా నరేష్ (వయసు 22 సం., తండ్రి : భీమ్ రావు ) అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటా అని, వద్దన్న వినకుండా వెంటపడుతూ ఉండేవాడు. బాధితురాలు తనకు పెళ్లి సంబంధాలు ఇంట్లో వాళ్ళు చూస్తున్నారు అని నా వెంట పడద్దు అని నరేష్ కి చెప్పసాగింది. ఈ క్రమంలో 2017 మే 21 న చింతనమానపల్లి మండలం చెందిన ఒక వ్యక్తితో ఆ యువతి కి వివాహం జరిగింది. వివాహ అనంతరం కూడా నరేష్ యువతిని పలుమార్లు వేధింపులకు గురిచేస్తూ ఉండేవాడు, ఈ సందర్భంగా ఆ యువతి కి,తన భర్తతో నరేష్ విషయంలో చాలా గొడవలు కొనసాగాయి. 2020 సెప్టెంబర్




25న రాత్రి 11 గంటల సమయంలో కాలకృత్యాల గురించి ఒంటరిగా బయటికి వెళ్లిన తనపై అత్యాచారం చేశాడని, ఇట్టి విషయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో పలు సమావేశాలు అనంతరం ఆ యువతికి తన భర్తతో విడాకులు అయ్యాయి. ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మోసం చేయడమే కాక, ఇతర వ్యక్తితో పెళ్లి అయిన అనంతరం కూడా వేధింపులకు గురిచేసి అత్యాచారం చేసినందుకు బాధిత యువతి 2020 అక్టోబర్ 16న కౌటాల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కౌటాల ఎఎస్ఐ శివాజీ (మొదటి ఐ. ఓ) కేసు నమోదు చేసి , రెండవ ఐ.ఓ బి.శ్రీనివాస్ కౌటాల సీఐ, మూడవ ఐ.ఓ బి.స్వామి కౌటాల సీఐ దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పి.పి జగన్మోహన్ రావు సి.డి.ఓ అండ్ లైసెనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏ.ఎస్.ఐ, సి.డి.ఓ బాలాజీ ఎ.ఎస్.ఐ సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడు నీకోడా నరేష్ కు 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 40 వేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత కాగజనగర్ డిఎస్పీ రామానుజం, కౌటాల సీఐ ముత్యం రమేష్, కౌటాల ఎస్సై విజయ్,ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. నేరం చేసినవారు ఎవరు కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు.

## సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభల

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్ ల ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21, 22, తేదీలలో మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభలు మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లుగా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని ప్రసంగించెదరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చినటువంటి




వాగ్దానాలు అమలు పరచాలని ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజా పోరాటాలు దృతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన బొగ్గు గనులను పునరుద్ధరించ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే భరించాలని తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చలు జరిపి అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు అనగా తేదీ 21న సాయంత్రం భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగును అని ఈ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు, ప్రజా సంఘాలు, యూనియన్, విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకటాస్వామి, కాదండి సాంబయ్య, మదాసు శంకర్, కొమురెల్లి మారపెల్లి రవి, మామిడి గోపీ, గాజుల మణెమ్మ, ఏనుగుల చిరంజీవి, కరుకురి రాయలింగు, మద్దెల శంకర్, తదితరులు పాల్గొన్నారు.